శ్రీదేవి నడుముచుట్టూ పట్టు చీరను చుట్టాడు రాఘవాచారి. బొత్తుగా కుచ్చెళ్లు మడిచి బంగారు వడ్డాణం పెట్టాడు. కొంచెం దూరంగా వెళ్లి శ్రీదేవి వైపు చూసి తృప్తిగా తల వంకించాడు. శ్రీదేవి నిజంగా చాలా అందంగా ఉంది. మళ్లీ దగ్గరగా వచ్చి మెడలోని వజ్రాల హారాన్ని సర్ది నా తలను శ్రీదేవి ఒడిలో పెట్టాడు. పూలనజ్జను మరోసారి సరిచేసి ద్వారం వైపు కదిలాడు.

అప్పటికే ఊరిలోని నలుగురు పెద్ద ముత్తైదువులు, వారితోపాటు నేనంటే భయమూ, భక్తులున్న మరికొందరు వచ్చి చేరారు. భక్తిపారవశ్యంలో ఒక్కొక్కరు ఒక్కో అభిప్రాయం వెలిబుచ్చారు.

"శ్రీవారి దివ్యమంగళ స్వరూపం చూడండి!" అని ఓ ముదుసలి అంటే,

"ఈ అభరణాలతో అమ్మవారు అందంగా ఉంది" అంది ఓ ఇల్లాలు.

ఈరోజు ఆరాధనలకు అంత్యోక్తిగా రాఘవాచారి అర్ధాంగి లోకేశ్వరీదేవి మెల్లగా కీర్తన పాడడం ప్రారంభించింది.

"మము బ్రోవమని చెప్పవే ..."

మరికొందరు శ్రుతి కలిపారు.

మా దగ్గరకు వచ్చాడు రాఘవాచారి. అతని నుదుటి నుంచి స్వేద బిందువులు ఉండుండి పడుతున్నాయి. మంత్రోచ్చారణ చేస్తున్నాడే కాని ఆ పలుకుల్లో మనసు లేదు. ఆ మనసు పలుకులు నాకు వినిపిస్తున్నాయి.

"శ్రీహరీ! నన్ను క్షమించవయ్యా! తల్లీ నువ్వైనా చెప్పవమ్మా!"

అతని మనసు పొరల్లోని బాధ నాకు తెలును. ఆ బాధ అర్థం కావాలంటే కొన్ని రోజుల క్రితం జరిగిన సంఘటనలు గుర్తుకు తెచ్చుకోవాలి.

*** *** ***

ఆ రోజు ...

రాఘవాచారి అలవాటు ప్రకారం పూజ చేసి గర్భగుడికి తాళం వేసి బయలుదేరాడు.

చిన్న దివ్వె ఒకటి బంగారు తాపడం చేసిన వెండి సంకెల చివర అటూ ఇటూ ఊగుతోంది.

# విశ్వఘోష



వంద సంవత్సరాల క్రితం ఇదే ఊరిలో ఉన్న వెంకటావధానికి పక్షవాతం వచ్చి, తర్వాత నయమయింది. రోగ నివారణ నా కృప వల్లనే జరిగింది అని తృప్తిపడి, వెంకటావధాని ఈ గుడికి ఇచ్చిన కైంకర్యం అది.

ఇలా ఈ గ్రామంలోని ప్రతి ఒక్క కుటుంబం చరిత్ర ఈ గుడిలోని ఏదో ఒక వస్తువు చుట్టూ అల్లుకుని ఉంటుంది.

గుడి ద్వారం వద్ద రాఘవాచారికి పెంచలయ్య ఎదురువచ్చాడు. అతను ఈ గ్రామానికి పెద్ద. ఈ గుడికి ధర్మకర్త.

"ఇప్పుడే పూజ ముగించి వస్తున్నాను!" అన్నాడు రాఘవాచారి.

"దాని కోసం కాదులే పంతులూ, తాళాలు నా దగ్గరివ్వు! గేటు నే ఏస్తాలే! కాసేపు మాట్లాడుకుని పోతాం!"

పెంచలయ్యతోపాటు మరో వ్యక్తి వచ్చి ఉన్నాడు. అతనిని ఇంతకుముందు ఎప్పుడూ చూడలేదు రాఘవాచారి. అతనికీ కొంత చరిత్ర ఉంది. రాజకీయాల్లో అందరూ రాణించలేరు. రాజ్యాన్ని పాలించే దక్షత అందరికీ ఉండదు. అభిలాష ఉండి అందలం అందుకోలేని కొందరిలో ఈ సుందరయ్య ఒకడు. ఆ జ్ఞానం అతనికీ ఉంది. కాని రాజకీయాలలో రాణించాలంటే రాజ్యాంగబద్ధంగా పదవులను అలంకరించి తీరాలి అనేంత అజ్ఞాని కాదు.

గుడి తాళాలు పెంచలయ్యకు ఇచ్చాడు రాఘవాచారి. కాని అక్కడ్నుంచి కదలలేదు.

"ఏటి?" అడిగాడు పెంచలయ్య.

"తమకు తెలియని దేముంది? శ్రీవారి ఉత్సవాలు దగ్గర పడుతున్నాయి."

"... ..."

"గుడికి వెల్ల వేయించాలి. ముఖద్వారం బాగుచేయించాలి. ముఖ్యంగా గర్భగుడి ద్వారం మీద రాయి బిగించాలి ..."

శతాబ్దాల క్రితం కట్టిన గుడి ఇది. గోడలోని రాతికీ, రాతికీ మధ్య ఇనుప చువ్వతో బలమైన ముడివేసి గట్టిగా తాపడం చేయబడి ఉంటుంది. గర్భగుడి ద్వారం మీద అందంగా మెరుపు లీనుతూ ముందుకు చొచ్చుకు వచ్చి ఈ రాయి కూడా ఆ విధంగా బిగించబడిందే. కాని పట్టి ఉంచవలసిన ఇనుప చువ్వ తరతరాల ఒరిపిడితో సన్నబడి అటూ ఇటూ ఊగిసలాడుతోంది. ద్వారం మీది ప్రతి రాతికి చిరుగంటలు బిగించి ఉన్నాయి. ఆ రాయి కదిలిన ప్రతిసారి దానికి ఉన్న చిన్ని గంట తన ఉనికిని తెలియజేస్తూ మధురంగా సవ్వడి చేస్తుంది.

రాఘవాచారి మాటలు పెంచలయ్యకు రుచించడంలేదు.

"అట్టాగే చూద్దాంలే! ముందు ఈ ఎలక్సన్ల గొడవ కానీయంట!" అన్నాడు.

నిరాశతో ముఖద్వారం వైపుకు నడిచాడు రాఘవాచారి. మళ్లీ వినయంగా వెనుకకు తిరిగాడు. పెంచలయ్య అసహనంగా కదిలాడు.

"రేపు ఉభయం తమదే! చిన్నబాబు పుట్టినరోజు కదా!" గుర్తు చేశాడు రాఘవాచారి.

"చూశావా పంతులూ, మర్చేపోయా! ఏటో ఈ ఎలక్సను గొడవల్లో గుర్తులేదంట. వస్తాలే! నీకు మళ్లా కైమవృద్ధి, పద!" అంటూ సంభాషణను ముగించాడు పెంచలయ్య కొంచెం నొచ్చుకుంటూ.

రాఘవాచారి గుడి ద్వారం దాటేంతవరకూ ఆగి సంభాషణ ప్రారంభించాడు సుందరయ్య.

"మనం మాట్లాడుకునేందుకు ఈ చోటు మంచిదంటావా?"

"అంటే?"

"మన మాటలు ఎవరికీ వినిపించవు కదా అని!''

ఆకాశంలో మేఘం నవ్వినట్లు నవ్వాడు పెంచలయ్య. నవ్వి అన్నాడు - "రహాశ్యాలు మాట్టాడుకోడానికి ఇక్కడే బెస్టంట! ఆ మాటకొస్తే ఓ గుట్టు జెప్పనా? ఇప్పుడు వట్టుమని నీ పీక పుటుక్కున తెంపేస్తా ననుకోయేమే - ఆ మూడో కంటోడి క్కూడా తెలీదు! హిహ్హిహ్హి!''

దీనికి నమాధానంగా నుందరయ్య బెరుగ్గా నవ్వాడు.

"ముక్కంటికి కూడా తెలియదట!'' అంటూ శ్రీదేవి నన్నగా నవ్వింది.

ఈ వ్యాఖ్యానానికి ప్రతిగా - "ఈ పద్మనేత్రి త్రినేత్రి కాదు కదా!'' అని, మళ్లీ నా దృష్టిని పెంచలయ్య వైపు సారించాను.

"ఏదో ఎగతాళికి అన్నా! ఏమనుకోబాక! ఇంతకీ నాకు టిక్కెట్టిస్తుండారా, లేదా? ఆ మాట జెప్పు ముందర!'' అన్నాడు పెంచలయ్య.

"ఆ విషయానికే వస్తున్నా!'' ఈ రకం నంభాషణ నుందరయ్యకు కొట్టిన పిండి. నెమ్మదిగా పిడికిలి విప్పడం ప్రారంభించాడు. "మన పార్టీలోనే పోటీ గట్టిగా ఉంది. అవతలి పార్టీ వాళ్లు దశరథరామయ్యకు టిక్కెట్టు ఇచ్చారని రూఢీగా తెలిసింది!''

"ఎగస్పార్టీ వోళ్లు ఎటుబోతే నా కెందుకు నుందరయ్యా!''

"అక్కడే పొరబాటు పడుతున్నావు, పెంచలయ్యా! పార్టీ హై కమాండు వాళ్లు అటువైపూ ఇటువైపూ తూచి కాని నిర్ణయాలు తీసుకోరు!''


"తూచేదానికి ఇదేటి చింతకాయల బేరమాంట? పోయినసారి టిక్కెట్టు ఎవరి కిచ్చారంట? పార్టీకి ఎవరు ఎక్కువ చందా ఇచ్చారంట? ఈ నియోజకోర్గంలో నా మాటకు తిరుగేది చెప్పంట. ఈ ఏరియా నర్పంచోళ్లు నా వత్తాసుతోనే గదా వచ్చినారంట! ఎలక్సను జరిగుండాల్నే గాని - ఎమ్మెల్యే ఈ పెంచలయ్యో గదాంట. నా యాల్టిది ఆ ఇండిపెండెంటోడు చావబట్టీ కద ఈ కద మళ్లీ నడుస్తా ఉంది. ఆ మాటకొస్తే ఆ ఎలక్సనుకు జడిసే ఎగస్పార్టీ వోళ్లు అడ్నిచంపారంట ... కాన్వోసింగుకి ఎంత డబ్బు తగలబెట్టాను!''

"నువ్వు అనవసరంగా ఆవేశపడకు!''

"ఈ డైలాగులు చెప్పడానికటయ్యా పార్టీవోళ్లు ని న్నంపింది?''

"చూడు, పెంచలయ్యా! ఆ పార్టీ తక్కువ తినలేదు. వాళ్లు కాండిడేటును మార్చారు. మార్చి ఎవరిని పెడుతున్నారు? దశరథరామయ్యను. ఆయన ఈ ఏరియావాడు కాదు. నిజమే. కాని హైదరాబాదులో మంచి పలుకుబడి గలవాడు. ఆ నంగతి నీకూ తెలును.''

చేదు మందు ఎలా ఆగించాలో అమూలాగ్రం తెలిసినవాడు నుందరయ్య.




"ఇంతటి కపటి ఇంత ఉల్లాసంగా ఎలా బ్రతకగలుగుతున్నాడు?'' ఆశ్చర్యం వ్యక్తం చేసింది శ్రీదేవి.

నమాధానంగా చిరునవ్వు నవ్వాను. రాజకీయాల రంగభూమిలోని తుఫాను ధాటికి ఎంతోమంది నమసిపోతూంటారు. కొద్దిమంది ఉత్తుంగ తరంగంలో ఉచ్ఛస్థితికి చేరుకుంటారు. కాని నుందరయ్య కేవలం నూత్రధారి. పాత్రధారుల ప్రవేశ, నిష్క్రమణ ఘట్టాలు పర్యవేక్షించడం ఇతని వృత్తి. ఉల్లాసంగా ఉండక మ రెలా ఉంటాడు!

ఆ రాత్రి నుదీర్ఘంగా సాగిన చర్చలలో చివరి అధ్యాయంగా రాజకీయ సమీకరణాన్ని విశదీకరించాడు నుందరయ్య.

"చూడు, పెంచలయ్యా! నువ్వు గట్టివాడివే! నాకు తెలును. కాని అవతలివాడు చాలా గట్టివాడు. నువ్వు గెలుస్తావు. ఆ నమ్మకం నాకుంది. కాని అవతలివాడు డబ్బులో మునక లేస్తున్నాడు. పార్టీకి కూడా నీ మీద భరోసా ఉంది. కాని డబ్బును చూస్తే ఎవరికైనా భయమే కదా!''

"ఆ మాట నేను ఐద్రాబాదు వచ్చినప్పుడు చెప్పలే దెందుకంట?''

"ఇప్పుడు కూడా పార్టీ నీకు టిక్కట్టు ఇవ్వనని చెప్పడంలేదే! మళ్లీ ఎలక్షన్ తట్టుకునేంత తాహతు నీకుందా అని ...''

"ఈ ఏరియాలో నాకు వందెకరాల పైచిల్కూ బూ ముంది. ఏభై ఎకరాల మావిడి తోపుంది ...''

"నీ భూమిలోని పంట మరో రెండు నెలలకు గాని చేతికి రాదు. నీ తోట మరో ఆరు నెలలకు గాని కాపుకు రాదు. ఇప్పుడు నువ్వు లెక్కలు చెప్పవలసింది నీకున్న ఎకరాలు కాదు, నికరంగా నీ చేతిలో ఉన్న లకారాలు. పార్టీకి మళ్లీ నువ్వు చందా ఇవ్వక్కర్లేదు. ఆ పూచీ నాది. కాని ఎలక్షనుకు సరిపడే డబ్బు నీ అకౌంటులో ఉందా, లేదా అనేది తెలియాలి. నీకోసం పార్టీ నాయకులంతా ఈ నియోజకవర్గానికి వస్తారు. తీరా డబ్బు తక్కువై నువ్వు ఓడిపోతే పార్టీ ప్రతిష్ఠే కదా పోయేది. ఇది జనరల్ ఎలక్షన్ కాదు. కాబట్టి నువ్వు ఒక్కడివే రంగంలోకి దూకాలి. కనీసం నీ దగ్గర మూడు నాలుగు రూపాయ లుండాలి. ఇదిగో ... రూపాయలంటే తెలును కదా!''

నిజానికి పెంచలయ్యకు ఇవేవీ తెలియక కాదు ఇంతసేపు వాదించింది. అంత ధనం ఎలా నంపాదించాలా అని ఆలోచించే అవకాశం కోసం.

"ఆమాత్రం తెలీదేటి? డప్పు దేటి ఈ రోజు వస్తది, రేపు పోతది. పార్టీ ముక్యం. టిక్కట్టు వచ్చేట్టు చూడు. నా ప్రచారం గురించి వర్రీ ఎందుకంట? అట్టాగని తలొంచేశా ననుకోబాక. పార్టీ టిక్కట్టిచ్చినా, ఈకపోయినా నేను నిలబడేది క్కాయం. నేను గెలిచేది, ఓడేది ఎట్టాగున్నా, పార్టీవోడు సోదిలోకి కూడా రాడు ఈ మాట గుర్తుంటే మంచిదంట!'' అంటూ చివర్లో తన విశ్వరూపం ప్రదర్శించాడు పెంచలయ్య. ఓ పది క్షణాల తర్వాత సౌమ్యంగా అన్నాడు - "మరీ పొద్దుబోతే తిండి నయించదు. ఏరే యినయాలు శానా మ్మాట్టాడుకోవాల వదంట! రేపు పొద్దుటే మన పార్టీ నర్పంచోళ్లు వస్తుండారు. ఆళ్లతో నాలుగు ముక్కలు మాట్టాడు!'' అంటూ ద్వారం వైపు దారి తీశాడు.

పెంచలయ్య మనను చుట్టూ ఆలోచనలు మునురుతున్నాయి. కొద్ది నెలలక్రితం ఎన్నికల కోనం దాదాపు నర్వన్వం ధారపోశాడు. మళ్లీ అదే స్థాయిలో పాల్గొనేందుకు ధనాభావం అడ్డువస్తోంది.

ఎటువైపు నుంచీ ఆర్థిక సహాయం అందుబాటులో లేదు అతనికి. కాని ఈ రాజకీయ వ్యసనానికి పూర్తిగా లొంగిపోయిన వ్యక్తి అతను. అతని మనసులో ఊగిసలాడుతున్న ప్రణాళికను చూసి శ్రీదేవి కొంచెం చలించింది.

ఆరోజు ... అర్ధరాత్రి ... గర్భగుడి ద్వారాలు కిర్రుమంటూ తెరుచుకున్నాయి. ఉదయిస్తున్న నవమి చంద్రుని ఉదయరేఖలు ముఖద్వారం, ధ్వజస్తంభం దాటి లోపలికి చొచ్చుకువచ్చాయి. పెంచలయ్య మద్యపు మత్తులో తూలుతూ లోపలికి అడుగుపెట్టాడు. ఉస్సురంటూ గాలి వీచింది. ఊగిసలాడుతున్న చిరుదివ్వె మలిగింది. ఈ చిరుచీకటికి పెంచలయ్య కళ్ళు అలవాటు పడలేదు. తడుముకుంటూ కదిలాడు.

అతని చేతికి శఠగోపం తగిలింది ముందు. తరువాత తీర్థంతోటి పంచలోహ పాత్ర, పూజా కుసుమాలు, చివరగా నా పాదాలు. కొన్ని క్షణాలు అలాగే ఉండిపోయాడు. అతని కంటి నుండి రెండు కన్నీటి చుక్కలు ఆగి ఆగి జారి నా పాదాల మీద రాలాయి.

అక్కడి నుంచి చెమ్మదిగా కదిలింది అతని చేయి. జరిగి జరిగి శ్రీదేవి పాదాల్ని తాకింది. క్రమంగా పైకి జరిగింది. అతని ఉచ్ఛ్వాస నిశ్వాసలలో ఒత్తిడి పెరిగింది. అతని వేళ్ళు శ్రీదేవి నడుమును తాకాయి. హృదయం గతిని పుంజుకుంది. శ్రీదేవి చేతి మీదుగా పైకి జరిగింది అతనిచేయి.

ఒక భావానికి మరో భావానికి అతని మనసులో యుద్ధం జరుగుతోంది. ఆ రణభూమిలోని రక్తపాతంలా, అతని ముఖం మీద స్వేదబిందువులు మెల్లగా జతచేరాయి.

కొంచెం పైకి శ్రీదేవి వక్షం మీదకి జరిపాడు చేతిని. శ్రీదేవి ముఖంలో కోపం స్పష్టంగా తెలుస్తోంది. తీవ్రంగా చూసింది అతనివైపు. అతని గుండె గతి తప్పింది. మెదడులోని ప్రతి కణమూ క్షణమాత్రం వశం తప్పింది. వివర్ణమైన రుధిర రేఖల్లా అతని నుదుటి నుండి స్వేద ధారలు వెల్లువ కట్టాయి.

చేతిని గట్టిగా నొక్కాడు. హారంలో పొదిగిన వజ్రాల చివరలు చేతికి మెత్తగా గుచ్చుకున్నాయి. దగ్గరగా వచ్చి కళ్ళు పెద్దవి చేసి చూశాడు. ఎర్రగా చారలు కట్టి ఉన్నాయి అవి. మెల్లగా నవ్వాయి. చీకటికి కొంచెం అలవాటు పడ్డాయి. వేళ్లను హారం కింద చేర్చి తూచి చూశాడు. పెదవులు తృప్తిగా విచ్చుకున్నాయి. మిగిలిన హారాలు కూడా పరీక్షించాడు. మరోసారి విసురుగా గాలి వీచింది. అక్కడి నుంచి కదిలాడు.

ఇప్పుడు అతని మనసు ప్రణాళికా బద్ధంగా పయనిస్తోంది. తన వస్త్రాల మడతల్లోంచి ఒక కాగితం తీసుకున్నాడు. దీపపు సెమ్మె చివర నున్న మసిని వేలికి పులుముకున్నాడు. గుడి తాళపు చెవుల గుత్తి తీసుకుని ఒక్కొక్క చెవికి పూసి కాగితం మీద ముద్ర వేయసాగాడు.

శ్రీదేవికి ఉక్రోషం కలిగింది. "అతని ఉద్దేశ్యం గమనించారా?"

"తెలుస్తూనే ఉంది కదా!" అన్నాను.

"ఈ దుష్కార్యాన్ని ఎందుకు ఆపడంలేదు?"

'ఎందుకు?"

"ఎందుకా? ఇవి గుడి నగలు! ఈ నీచుడు వీటిని తస్కరించే ప్రయత్నంలో ఉన్నాడు. ఆపండి!"

"ఆపేందుకు నే నెవరిని?"

"అదేమిటి?" ఆశ్చర్యపోయింది శ్రీదేవి. "ఇవి భక్తుల కైంకర్యం. ప్రజల సొమ్ము. ఇతను చేయబోయేది దోపిడీ. ఇది తగదు!"

"దేవీ! భూప్రపంచంలో ప్రతి జీవి మరో జీవిని తారతమ్యం లేకుండా దోచుకోవడం జరుగుతోంది. ఇది ప్రకృతి సహజం. అదిగో, దూరంగా ఉన్న ఆ పొలం వైపు దృష్టి సారించు. పుష్టిగా పెరిగి నిండు చూలాలులా పైరు గాలిలో ఊగుతున్న వరికంకిని చూడు!"

అప్పుడే ఓ మూషికం చెంగుచెంగున వచ్చి ఒడుపుగా దానిని తుంచి తన కలుగు వైపుకు తీసుకు వెడుతోంది.

"ఇది దోపిడీ కాదు, దేవీ! ప్రకృతి ధర్మం."

అదే సమయంలో ఆ మూషికాన్ని మెల్లగా అనుసరించసాగాడు ఓ గిరిజన యువకుడు.

"అనంతరం ఈ యువకుడు దాని కలుగును ఛేదించి అది పోగుచేసిన గింజలను దోచుకుంటాడు. ఇది దోపిడీ అని నీ అభిప్రాయమా దేవీ!"

"... ..."

పెంచలయ్య తన పని ముగించుకుని కదిలాడు. శ్రీదేవి ఆభరణాలు ఇంకా అలానే ఉన్నాయి. గర్భగుడి తలుపులు మూసుకున్నాయి.

స్వగృహాన్ని చేరుకున్న పెంచలయ్య గుడి తాళపు చెవులను శుభ్రం చేయడం ప్రారంభించాడు.

మరునటి రోజు -

రాఘవాచారి గుడి తాళపు చెవుల కోసం వేకువనే బయలుదేరాడు. పెంచలయ్యకు నిద్రాభంగం అవుతుందేమో అనే కించిత్ సంశయం అతని మనసును వేధిస్తోంది. కాని పెంచలయ్య అతని కోసం వేచి ఉన్నాడు.

"రావయ్యా పంతులూ, రా! నీ కోసమే కాచుకోనున్నా!"

"ఎంత మాట! ఎంత మాట!"

"నాపాటికి నేను నిద్రపోతా ఉంటే గుళ్లో పూజ ఎట్టా జరుగుద్దంట! యవ్వారం మాటకొస్తే ఎవరి డూటీ వాళ్లు సెయ్యాలంట!" అంటూ గుడి తాళాలు అందించాడు.

"బాగా సెలవిచ్చారు!" వినయంగా అన్నాడు రాఘవాచారి.

"ఈ పొద్దు నా ఉబయం గదా! ఇంద వంద! చాలుద్దంటావా?"

"ధారాళంగా."

"రాత్రి పార్టీ సెక్రట్రీ వచ్చున్నేడు. ఏదో ఎలక్సన్ గొడవలు. అందుకే మనసు అదోలా ఉండింది. నువ్వు ఏమనుకోబాక!"

"ఊహుఁ! ఎంత మాట? ఎంత మాట?"

"రాత్రి ఆలోచించినా. ఎలక్సను కర్చులు ఉండనే ఉన్నయ్! అయినా దేవుడి కార్యం ఆగ్గూడదు గదాంట."

"సరిగ్గా సెలవిచ్చారు."

"ఎట్టగో చూద్దాంలే! నీ పని నువ్వు జెయ్యి!"

"దైవ కార్యానికి విఘ్నాలు రావడం నేను ఇంతవరకూ చూడలేదు!" అంటూ రాఘవాచారి సెలవు తీసుకున్నాడు.

గుడి నగలు దొంగిలించబోతూ గుడి ఉత్సవాలు జరిపిస్తా నన్న పెంచలయ్య మాటలు నీటి మూటలని తెలుస్తూనే ఉంది శ్రీదేవికి.

తర్వాత మూడు రోజులు మామూలుగా గడిచాయి. పెంచలయ్య రాజధానికి వెళ్లి తన ఎన్నికల అభ్యర్థిత్వానికి అధిష్ఠానవర్గపు ఆమోదం సంపాదించుకుని వచ్చాడు. రాఘవాచారి మామూలుగా పూజలు నిర్వహిస్తున్నాడు. మూడో రోజు రాత్రి యథావిధిగా పూజలు ముగించి, గర్భగుడి ద్వారం, ముఖద్వారం మూసి బయలుదేరాడు.

"హరి హరీ!" అని చిన్నగా కేకవేశాడు.

ముఖద్వారపు చివరి నుండి అతని తల మీదకు అకస్మాత్తుగా ఒక ఎలుక దూకడంతో అనంకల్పితంగా అతని నుండి వెలువడిన మాటలు అవి. శరీరం గగుర్పాటు చెందడంతో అచేతనంగా అలాగే నిల్చున్నాడు కాసేపు. ఆ మూషికం అతని పాదాల చెంతకు దూకింది. అది వణుకుతోంది.

పైనుంచి "మ్యావ్" అన్న శబ్దం వినిపించింది. తల ఎత్తి చూశాడు రాఘవాచారి. ఒక పిల్లి నిశితంగా చూస్తోంది.

కొంచెం పక్కకు తొలిగాడు అతను. ఎలుక కూడా అతని పాదాలను అనుసరించింది. అది కొంచెం కుంటుతోంది. దాని వీపు మీద గోటి గీతలు ఉన్నాయి.

"న న్నెందుకు ఆశ్రయించావే మూషికమా! నీ బొజ్జ గణపతి నీ గోడు విన్నాడా, లేక నువ్వుగా భోంచేసి బజ్జున్నాడా?"

తన చెణుకుకు తనే నవ్వుకున్నాడు రాఘవాచారి. అతని మాటలు విన్న శ్రీదేవి కూడా శ్రుతి కలిపింది.

ఇంకా ముఖద్వారపు చివరనే నిల్చుని ఉన్న

## 'విశ్వఘోష' గురించి

"శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కదలదు" అంటారు.

అసంబద్ధంగా కనిపించే ప్రతి ఘటన ఓ పరమార్థం కోసం పరమాత్మ చేసే లీలాకేళిలోని భాగమా?

సృష్టిలోని చరాచర గతి గమనాలను శాసించే ఆ మహా స్రష్ట అంతర్యం ఏమిటి?

మానవాళిలోని ఇన్ని అపకతవకలకు కారణం ఏమిటి?

ఒక శాస్త్రజ్ఞునిగా నేను వేసుకునే ఈ ప్రశ్నల రూపాంతరమే ఈ కథ.

భగవంతుడు కూడా ఒక శాస్త్రజ్ఞుడే అనిపిస్తుంది నాకు - విశ్వాంతరాళాలలో, నభోగోళాలతో, చరాచర జీవరాసులతో ఓ పరమావధి కోసం అనంతంగా పరిశోధనలు చేస్తున్న శాస్త్రజ్ఞుడు కాక మరేమవుతాడు?

నిరాకారుడైన దైవానికి సాకార రూపం కల్పించి ప్రథమ పురుషలో కథను చెప్పించడం ఇందులో చేసిన ప్రయోగం.

"ఏ ధర్మాన్ని గురించి మాట్లాడుతున్నావు దేవీ! భౌతిక ధర్మమా, ప్రకృతి ధర్మమా, లేక నైతిక ధర్మమా? భౌతిక ధర్మం - ఈ సృష్టిలోని సకల చరాచర వస్తు సముదాయానికి వర్తించే ధర్మం. సృష్టిని శాసించే ధర్మం. ఎగురవేసిన వస్తువును భూమి ఆకర్షించి తీరుతుంది. ఈ ధర్మాన్ని ఉల్లంఘించే శక్తి నాకు కూడా లేదేమో! ప్రకృతిధర్మంగా సృష్టిలోని జీవజాలానికి వర్తించే ధర్మం. ఇది భౌతిక ధర్మాన్ని అనుసరించి జరిగే అనంతమైన ప్రక్రియ. ఇక నైతిక ధర్మమా? ఇది కేవలం మానవాళికి వర్తించే ధర్మం. ఇది కృత్రిమం. ప్రకృతి ధర్మాన్ని నిర్వర్తించేందుకు ఈ బుద్ధి జీవులు నియమించుకొనిన నియమావళి నైతిక ధర్మం. ఇది పరిసరాలను, కాలాన్ని అనుసరించి మారుతుంది. ఇందులో ధర్మం, అధర్మం వారి వారి ప్రవర్తనల పరిణామం."

"ప్రజాధనమైన ఈ నగలను తస్కరించడం అధర్మం కాదా, స్వామీ!"

"దేవీ! ఇప్పుడు ఒక వ్యక్తి చేసిన పని గనుక ఈ ఆరోపణ చేస్తున్నావు. ఒక మతం వ్యక్తులు మరో మతం ఆస్తిని దోచుకుంటున్నప్పుడు, అదే దైవకార్యంగా మనస్ఫూర్తిగా భావిస్తున్నప్పుడు, ఒక దేశం వ్యక్తి మరో దేశం వ్యక్తిని చంపుతున్నప్పుడు, అదే దేశభక్తి అంటున్నప్పుడు - ధర్మాధర్మాల మధ్య గీత గీయడం అసాధ్యం దేవీ!"

మా చర్చ చాలాసేపు సాగింది.

ఇంతలో వేకువ వచ్చింది. చాలా రోజుల తరువాత గర్భగుడి నుంచి నేరుగా తూర్పున పరచుకునే సంధ్యారుణిమను చూడగలిగాను. ముఖద్వారం వద్ద అచేతనంగా ఉండిపోయిన రాఘవాచారి కనిపించాడు.

గర్భగుడి ద్వారాలు తెరచి ఉండడం అతన్ని ఆశ్చర్యపరిచింది. ఆదుర్దాగా వచ్చి చూశాడు. దొంగతనం జరిగింది అని తెలిసిన క్షణం అతని గుండె గతి తప్పిన మాట నిజం. కాని అది ఆ ఒక్క క్షణమే. వెంటనే ముఖద్వారం మూసి ధర్మకర్త పెంచలయ్య ఇంటికి బయలుదేరాడు.

కొద్దిసేపట్లో గ్రామస్థుల కూటమి వచ్చి చేరింది.

రాఘవాచారి మౌనంగా ఉన్నాడు. అతని ముఖం ప్రశాంతంగా ఉంది. అతను శ్రీదేవి వైపు దీక్షగా చూస్తున్నాడు. అతని మనసులోని భావాలు చదివి శ్రీదేవి ఆశ్చర్యపోయింది.

"తల్లీ! ఏ ఆభరణాలు లేకున్నా నువ్వు దేదీప్యమానంగా వెలిగిపోతున్నావే! ఇటువంటి నిన్ను వెలలేని ఆభరణాలతో అలంకరించానని మురిసిపోయానే! నా అజ్ఞానాన్ని మన్నించు తల్లీ!" ఇదీ అతని భావన.

ఈ భావనలో అతను అలౌకిక ఆనందాన్ని పొందుతున్నాడు.

శరీరం మాత్రం ఆ కూటమి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతోంది.

కొంతసేపటికి పెంచలయ్య ముందుకు వచ్చి అన్నాడు - "ఇప్పుడు గుళ్లో నగలు ఎవడో ఎత్తుకుపోయాడని తెలుస్తా ఉంది. తప్పకుండా మనం పోలీసులకి ఇన్‌ఫాం జేస్తాం. అళ్లు అసలు దొంగల్ని పట్టుకుంటారు. దానికి టైం పట్టుద్ది!"

"దేవుడి సొమ్ము తీసుకున్నవాడు బాగుపడతాడా?" - ఓ మూల నుంచి ఎవరో అన్నమాట వినురుగా తగిలింది పెంచలయ్యకు.

"ఇప్పుడు ప్రైన్న అది గాదు!" చెప్పుకుపోతున్నాడు పెంచలయ్య.

"మొన్ననే పంతులుగారు చెప్పినారు. మీకూ తెలిసే ఉంటది. పై ఒచ్చే నెల్లో తిరనాళ్ల జరగాల. అప్పుడు మన దేవుణ్ని జూసేదానికి మన జిల్లా నుంచి, చుట్టుపక్కల్నుంచి, పొరుగు రాష్ట్రం నుంచీ జనాలు వస్తారు. ఆళ్లకి ఒట్టి మొండి దేవుణ్ణి చూపిస్తా వేంటి?" అంటూ జవాబు కోసం ఆగాడు.

రకరకాల గొంతులు వినిపించాయి. "లేదు." - "మన ఊరి పరువు ..." - "మొండి దేవుడు దేవుడా?"

"ఆ సంగతి నేనూ ఆలోచించినా. దానికి నిది వసూలు జెయ్యాల!" అంటూ అంగవస్త్రం తీసి పరిచాడు పెంచలయ్య. "మీ కందరికీ తెల్సు. నేను ఈ ఎలక్సన్లో నిలబడుతుండా. ప్రచారం జెయ్యాల. చానా పన్లున్నయ్! అయినా ఎట్టాగోట్ల టైం జూసుకుని కనీసం నాలుగు లచ్చలు ఒసూలు జేస్తాను అని మాటిస్తూండాను. నామట్టుకు నేను ఇదిగో, ఈ చైను ఇస్తుండా! అమ్మోరికి లేని తాలిబొట్టు మా యింటిదానికి మాత్రం ఏటికి?" అంటూ ఆగి, తన భార్యకు పసుపుతాడు అందించాడు. భర్త కనుసన్నల్లో నడుచుకునే ఆ ఇల్లాలు ముందుకు వచ్చి బంగారుతాడుతో ఉన్న మాంగల్యాన్ని అక్కడ వేసింది.

"ఈ ఊరికి పెద్దరైతుని కాబట్టి ఇలా తాగాలు జెయ్యాల. మిమ్మల్ని ఇంతింత ఇరాళాలు అడగడంలే! తోసినంత ఈయండి!"

తలా తోచినంత వేశారు.

"నేను ఎలక్సన్లో తిరుగుతుంటాను. కర్రైపోద్ది. అందుకని ఈ ఇరాళాలు పంతులుగోరికి ఇచ్చి పెడుతున్నా!" అంటూ వసూలైన సొమ్మును రాఘవాచారికి అందించాడు పెంచలయ్య.

అనదుకుంటున్నప్పుడు రాఘవాచారి కళ్లల్లో నీళ్లు ఒలికాయి. అతని భావాలను చూసి, స్పందించకుండా ఉండలేకపోయాను.

"ప్రభూ! భక్తులు నీ రూపం చూసి తాదాత్మ్యం చెందాలి అని కోరుకునేవాడిని. కానీ, కనీసం ఒక్కొక్కరిలోనైనా ఆశ మొలకెత్తిందని, అది విశ్వరూపం దాల్చిందని ఇప్పుడు రుజువైంది కదా! మళ్లీ ఎందుకయ్యా ఈ లీల?"

తర్వాత అందరూ విడిపోయారు. వెడుతూ అన్నాడు పెంచలయ్య - "పంతులూ! నువ్వేమీ ఇది కామాక! తిరనాళ్ల టయానికి నగలు తెచ్చే పూచీ నాది!"

నిధులు వసూలు చేయడంలో, దాన్ని పంచడంలో ఆరితేరినవాడు పెంచలయ్య. అందుల్లో తన భాగాన్ని ఉంచుకుని గుడి భాగాన్ని రాఘవాచారికి ఇచ్చేవాడు. అతను దానిని గుడి హుండీలో వేసేవాడు. గ్రామస్థులు జట్లుగా చేరి ఆ హుండీకి కావలా కాయడం మొదలుపెట్టారు.

నిర్ణీత సమయానికి గుడి ప్రాంగణంలో మరో సభ ఏర్పాటయింది. రాఘవాచారి నాకు పూజ చేసి హారతి పట్టాడు. అందరూ కళ్లకు అద్దుకున్నారు. గర్భగుడి ద్వారానికి అటువైపూ ఇటువైపూ గ్రామ పెద్దలు కూర్చుని ఉన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగా అలసి ఉన్నాడు పెంచలయ్య. ద్వారానికి ఆనుకుని వసులు పురమాయిస్తున్నాడు.

రాఘవాచారి దగ్గరున్న తాళంచెవితో హుండీని తెరిచారు. కంసాలి దానన్నాచారి శ్రానుతో నగలను తూచడం మొదలుపెట్టాడు. మరో ముగ్గురు డబ్బును లెక్కించడం ప్రారంభించారు. ఊరిలోని ఒకే ఒక పట్టభద్రుడు లెక్కలు రాస్తున్నాడు.

రాఘవాచారి నిరామయంగా చూస్తున్నాడు. ఇంతలో ఓ కదలిక అతన్ని ఆకర్షించింది. అది ఎలుక! అదే ఎలుక! ఇంకా కుంటుతోంది. పరుగున వచ్చి గోడకు ఓ వైపున ఒదిగి కూర్చుంది. అది, అదే ఎలుక కావడం అతనికి ఆనందం కలిగించింది. నా వైపుకు తిరిగి కళ్లతో కోటి కృతజ్ఞతలు చెప్పాడు.

"ప్రభూ! నా మొర ఆలకించావా! నాకు తెలుసయ్యా! నువ్వు అర్తజన రక్షకుడవయ్యా!"



## రవీంద్రుని భావన

"శ్రీ అరవిందుడు ఆత్మ వస్తువుకై చిరకాలంగా అన్వేషణ చేసి దాని సాక్షాత్కారం పొందినట్లు, ఈ సాధనలో ఆయన దివ్యమైన ఒకానొక గుప్త శక్తిని వశం చేసుకున్నట్లు తొలిసారిగా ఆయనను నేను చూచీచూడగానే గ్రహించాను. అయన ముఖంలో బ్రహ్మతేజస్సు ప్రకాశించింది. జీవితాన్ని వ్యథాభరితం చేసే శుష్క సిద్ధాంతాలను ఆయన మన్నించిన వాడు కాదని ఆయన సాన్నిధ్యంలో ఉన్నప్పుడు నాకు విశదమైంది.

శరీరాన్ని శుష్కింపచేసుకోవడంలోనే ఘనత ఉన్నదని గర్వంగా చెప్పుకునే యూరోపియన్, క్రైస్తవ విరాగుల వద్ద నుంచి ఆయన ఆధ్యాత్మిక సాధన మర్మాలను నేర్చుకోలేదన్న సంగతి నాకు స్పష్టంగా తెలుసు. భోగవరాయణత్వ మెటువంటిదో దేహాన్ని కృశింపచేసుకోవడం కూడా అటువంటిదే. సర్వగతుడైన సర్వేశ్వరుని యందు లీనం కాగల స్వేచ్ఛను, సత్తాను జీవికి ప్రసాదించగల ద్వంద్వాతీత స్థితిని గురించి మన ప్రాచీనులు చేసిన బోధ ఆయన ద్వారా ముఖరితమైనట్లు నాకు తోచింది" అన్నారు రవీంద్రనాథ్ ఠాగూర్. శ్రీ అరవిందులు ఆధ్యాత్మిక సాధనలో మేరునగ సమానులు. వారు భారతదేశానికే గాక ప్రపంచానికే ఒక వెలుగు బాట చూపించారు. వారు ధన్యజీవులు.

శ్రీ అరవిందుల జననం : 15.8.1872

శ్రీ అరవిందుల అస్తమయం : 5.12.1950

సేకరణ : బి.రాజేశ్వరమూర్తి [బందరు]

ఆ ఎలుకను నేను రక్షించానా?

మళ్లీ అటువైపు చూశాడు ఆ మూషికం కోసం. కాని అక్కడ పిల్లి కూర్చుని ఉంది. మళ్లీ రాఘవాచారి మనసులో మథన ప్రారంభమయింది.

ఈలోగా ఎలుక ఆచూకీ తెలుసుకున్న పిల్లి అటువైపు దూకింది. దాంతోపాటు రాఘవాచ్రి చూపు కూడా ఉరికింది. ఎలుక గర్భగుడి ద్వారం చుట్టూ కట్టిన రాళ్లుఎక్కడం ప్రారంభించింది. ఎక్కుతూ కీచుమని అరుస్తోంది.

ఉలిక్కిపడ్డాడు పెంచలయ్య. అతని గుండె కాసేపు ఆగి వేగం పుంజుకుంది.

పిల్లి వేగం పెంచింది. ఒక్క గెంతులో గోడ పై భాగంలో ఓ రాతిపైన ఎక్కి కూర్చుంది. ఎలుక భయంభయంగా ఒక్కొక్క రాతిని దాటుకుంటూ ఊడిన రాతి వగులు చేరుకునే ప్రయత్నం చేస్తోంది. అందుకఇ చేరుకోగలిగితే పిల్లి ఏమీ చేయలేదు అని దాని ఆశ. నున్నటి రాళ్లమీద దానికి పట్టు చిక్కడంలేదు. జారిన ప్రతిసారీ కీచుమంటోంది.

పిల్లి కాచుకుని ఉంది.

రాఘవాచారి ఆత్రుతగా చూస్తున్నాడు.

ఎలుక కీచుమన్న ప్రతిసారి పెంచలయ్య మెదడులో విద్యుద్ఘాతం. కలుగుతోంది.

వసూలైన నిధి లెక్క ఇంకా సాగుతోంది.

చివరకు ఆ రాతి వగులు దగ్గరకు చేరుకోగలిగింది ఎలుక. కాని అప్పటికే అవకాశం జారిపోబోతోందని గమనించింది పిల్లి. ఒక్క ఉరుకు ఉరికింది.

ఎలుక భయంతో జారింది. జారి, కీచుమని అరుస్తూ కిందకు వడుతోంది.

పెంచలయ్య వెర్రిగా తల పైకిఎత్తాడు. కిందికి వడుతున్న ఎలుక కళ్లు మెరుస్తున్నాయి. ఆ కళ్లు అగ్నిగోళాల్లా కనిపించాయి అతనికి. తాను చేసిన వనికి ఒకే ఒక సాక్షి ఆ ఎలుక అనిపించింది అతని మనసుకు. దాని అరువు ఓ తిరుగు లేని తీర్పు అనే భ్రాంతి కలిగింది. ఆ చిన్నిప్రాణి తాకిడిని తట్టుకోలేక గర్భగుడి ద్వారానికి అడ్డంగా వడిపోయాడు.

ఉరికిన పిల్లి నేరుగా అ ఊడిన రాతి మీదకు దూకింది. అంత ధాటికి ఆ రాయి ఊడి కిందికి వడటం ప్రారంభించింది ఇనువ చువ్వతో నహా. మొదట అటూ ఇటూ తిరిగిన ఆ చువ్వ చివరకు కిందకు తిరిగింది.

పెంచలయ్య ఆ చువ్వను చూశాడు.

దాంతోపాటు అప్పుడే జారి వడుతున్న నగలను కూడా చూశాడు.

పెంచలయ్య ఛాతీని తాకింది ఇనువ చువ్వ. రాతి బరువుకు ఎముకలను దాటి గుండె పొరల్లోకి గుచ్చుకుంది. రక్తప్రసారం ఆగుతున్న అతని మెదడు శూన్యాన్ని చూడటం ప్రారంభించింది.

ఈ హఠాత్పరిణామానికి కింద వడిన పిల్లి వెలువలకు పారిపోయింది.

ఎలుక నెమ్మదిగా నా వెనుకకు చేరుకుంది.

ఈ నంఘటనలన్నిటికీ అంతమందిలో ఉన్న ఒకే ఒక కర్మసాక్షఇ రాఘవాచారి. ఆఖరుక్షణంలో పెంచలయ్య కళలఓని భావాలను చదవగలిగింది కూడా అత నొక్కడే!

కాని, జారి వడుతున్న నగలను చూసి ప్రజాభిప్రాయానికి ఒకే ఒక్క మాట అందించాడు రాఘవాచారి. అది -

"లంకె బిందెలు!"

రాలి వడుతున్న నగలను తాతల కాలంలో ఆ రాళ్ల మధ్య దాచిన నగలు అని అందరూ భావించారు. దూరం నుంచి తవ్ప దగ్గరగా ఇంతవరకూ చూడని ప్రజలు వాటిని పోల్చుకోలేకపోయారు.

పెంచలయ్య ప్రాణత్యాగం వల్లనే అవి బయటవడ్డాయి అని అందరూ నమ్మారు. దాంతో పెంచలయ్య కీర్తిశేషుడు అయ్యాడు.

ఎన్నికలు మరోసారి వాయిదా వడ్డాయి.

*** *** *** ***

గతంలోకి జారుతున్న నా ఆలోచనలు రాఘవాచారి కన్నీటి చుక్కలతో తడిసి వర్తమానంలోకి తిరిగి వచ్చాయి.

"ప్రభూ! లంకెబిందెలు అన్న మాట నానోటి నుండి అనాలోచితంగా వచ్చిందయ్యా!! నీ నగలను నేను పోల్చుకోలేనా తల్లీ! కానీ మాట మార్చలేకపోయానయ్యా! అదే నా పొరపాటు. ఆ నగలను ఎవరు తీశారో నాకు తెలిసిందయ్యా! కాని నిరూపించలేను. నిరూపించినా, అధికారం వారి చేతుల్లో ఉంది. నేరం తిరిగి నా మీద మోపితే రోజూ నిన్ను చూసే భాగ్యం ఉండదేమో నన్న స్వార్థంతో అలా చేశానయ్యా! నన్నుక్షమించవయ్యా!" నిశ్శబ్దంగా అతని మనసు చేసే నివేదన నాకు వినిపిస్తోంది.

శ్రీదేవి తలలోంచి ఓ వూరెమ్మ జాలువారి అతని చెంత వాలింది.

మా అంతరంగానికి అడ్డు వస్తూ బయటి నుంచి "ఆచారిగారూ!" అని వినిపించింది.

అది విశ్వనాథం గొంతు - పెంచలయ్య మొదటి కొడుకు.

"రేపే ఎలక్షన్ కోసం నామినేషన్ వేస్తున్నాను. వూజ చేయించండి. ఆలస్యంగా వస్తున్నందుకు మరేమీ అనుకోకండి! ప్లీజ్!"

"దానిదేముందిలే, బాబూ!" అంటూ నా వైపు తిరిగాడు రాఘవాచారి.

ఆ వూజను అందుకొనేందుకు సిద్ధంగా లేదు శ్రీదేవి.

నా ఆలోచనలను నాలోనికి తివ్పుకున్నాను.

అసలు శ్రీదేవి ఎవరు? నాలోని భాగమే కదా!

మరి మా నంభాషణల అంతర్యం ఏమిటి?

నా అంతరంగమా?

ఈ నృష్టిలో నేను చేసిన పొరపాటు ఎక్కడ?

అయినా ఈ మానవ మాత్రుని కోసం నే నెందుకు తావత్రయవడాలి?

ఈ విశ్వంలో అనంతంగా చెదిరి ఉన్న ప్రకృతి ధర్మాల్ని వరిశీలించాలి. అక్కడి నైతిక ధర్మాలను శోధించాలి.

అక్కడి పాఠాలను ఈ మానవుడికి అందించగలనా?

అటువైపు దృష్టి సారించాను.

విశ్వ ఘోష వినిపిస్తోంది.

ఓం ...



## సన్ సిటీ

సన్ సిటీలో మన ఐశ్వర్యారాయ్ ప్రవంచ సుందరిగా ఎన్నికైన విషయం మనందరికీ తెలుసు. ఈ వట్టణం దక్షిణాఫ్రికాలో ఉంది. ఈ వట్టణాన్ని స్థాపించినవాడు [1970] సాల్ కేజర్ అనే గొవ్ప వ్యాపారస్థుడు. వర్యాటకులకు ఇది మంచి వట్టణమట! ఏటా ఈ వట్టణాన్ని ఇరవై లక్షల టూరిస్టులు దర్శిస్తారట! ఈ వట్టణంలోని కళాభవనంలో ఏడువేలకు పైగా ప్రేక్షకులు కూర్చోవచ్చునట! ఈ వట్టణం 'మ్మబాతో' అనే పేరుతో కూడా పిలవబడుతున్నది.

**బి.టి. వసంతకుమార్ [గుంటూరు]**

'మే' నెల
కథా ప్రభలో
టి. శ్రీవల్లీ రాధిక
రచన
'మహార్ణవం'